


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18 వ వసంతంలోకి

మెదక్

సంగారెడ్డి

సిద్దిపేట
గురువారం 14 నవంబరు 2024

## ప్రజల సహకారంతో ప్రశాంత వాతావరణంలో
# సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే



- కుటుంబ సర్వేను మున్సిపల్ కమిషనర్ తాసిల్దార్ తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు
- జిల్లాలో ఇప్పటివరకు 33 % సర్వే ప్రక్రియ పూర్తి
- నిరభ్యంతరంగా కుటుంబ సర్వే వివరాలు అందించి ఎన్యుమరేటర్లకు సహకరించాలన్నారు
- డిఫాల్ట్ మిల్లర్స్ 25 శాతం పెనాల్టీ కట్టాలని ఆదేశించినట్లు తెలిపారు
- కొనుగోలు సమస్యలు నివృత్తి చేసుకోవచ్చని రైతులకు సూచించారు

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మిగతా 4లో

## కానిస్టేబుల్ మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి
### : పోలీస్ కమిషనర్ అనురాధ



మిగతా 4లో

## రైతు నుండి ప్రతి ధాన్యపు గింజను
# కొనుగోలు చేస్తాం





మిగతా 8లో

# 11 కోట్ల 36 లక్షలకు రైస్ మిల్ వేలం

### పెద్దపల్లికి చెందిన తాటి శివరాములు కైవసం - ఆర్డీఓ సమక్షంలో వేలం పాట

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని వరిగుంతం సీతారామాంజనేయ రైస్ మిల్ వేలంను బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఆర్డీఓ మైపాల్ నేతృత్వంలో నిర్వహించిన వేలం పాటలో పెద్దపల్లికి చెందిన తాటిపల్లి శివరాములు వరిగుంతం శ్రీధర్ గుప్తా శ్రీ సీతారామాంజనేయ రైస్ మిల్లును 11 కోట్ల 36 లక్షలకు కైవసం చేసుకున్నాడని తహసిల్దార్ గఫార్ మీయా వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం స్థిరాస్తి 1 లో గల 3 ఎకరాల 20.75 గుంటలు విస్తీర్ణం ను కోటి 76 లక్షలు, రెండవ స్థిరాస్తీ 5 ఎకరాల 08 న్నర గుంటల విస్తీర్ణంతోపాటు నిర్మాణంలో ఉన్న శ్రీ సీతారామాంజనేయ రైస్ మిల్లు ను 9 కోట్ల 60 లక్షలకు కాగా మొత్తం రెండింటిని కలిపి 11 కోట్ల 36 లక్షల కు వేలం పాటలు కైవసం చేసుకున్నాడు. నర్సాపూర్ పట్టణానికి చెందిన పైడి శ్రీధర్ గుప్తా సివిల్ సప్లై శాఖకు చెల్లించాల్సిన బకాయిల కింద శ్రీధర్ గుప్తకు చెందిన వ్యవసాయెతర భూములు నూతనంగా నిర్మాణంలో ఉన్న రైస్ మిల్లు ను ఆర్ ఆర్ యాక్ట్ కింద సీజ్ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మూడుసార్లు వేలం వేసిన ఎవరు ముందుకు రాకపోవడంతో వాయిదా



పడింది. కాగా నాల్గవసారి నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ సమక్షంలో వేలంపాట నిర్వహించగా పెద్దపల్లికి చెందిన తాటి శివరాములు రెండు స్థిరాస్తులను కలిపి 11 కోట్ల 36 లక్షలకు దక్కించుకున్నారు. ఇందులో 25% రెండు రోజుల్లో డబ్బును జమ చేయాల్సి ఉంటుందన్నారు. మిగతా 75% డబ్బును నెల వరకు చెల్లించి కైవసం చేసుకున్న సదరు వ్యక్తి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వేలంపాటలో ఎస్సై మహమ్మద్ గౌస్, డిప్యూటీ తహసిల్దార్ నాగవర్ధన్,సీనియర్ అసిస్టెంట్ నాగరాజ్, ఆర్ ఐ ప్రభాకర్, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు సంతోష్, శ్రీధర్ గుప్తా, వ్యాపారస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డులో ధాన్యాన్ని భూసార పరీక్ష కేంద్రాన్ని
### సందర్శించిన బిజెపి , కిసాన్ మోర్చా నాయకులు

గజ్వేల్ మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో అధునాతనమైన భూసార పరీక్ష కేంద్రం నిర్మించినప్పటికీ ఈరోజు వరకు కూడా రైతులకు అందుబాటు లోకి రాలేదని సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మర్కంటి ఏగొండ అన్నారు. సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బిజెపి నాయకులు గజ్వేల్ పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో ధాన్యాన్ని పరిశీలించిన అనంతరం మార్కెట్ యార్డ్ లో నిర్మించిన భూసార పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు

మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విడుదల చేసిన 82 లక్షల 20 వేల నిధులతో అధునాతన భూసార పరీక్ష కేంద్రాన్ని నిర్మించినప్పటికీ అది ఈరోజు వరకు వృధాగాలి లిఉండిపోయిందని అన్నారు. గజ్వేల్ ప్రాంతంలో అత్యధికంగా 100కు పైగా ఫర్టిలైజర్స్ ఉన్నాయని అందులో ఏ ఒక్క ఫర్టిలైజర్ షాప్ లో కూడా ఆర్గానిక్ మందులు లేవని అన్నారు. భూసార పరీక్షలు నిర్వహించేందుకు డిసెంబర్ నెల, మే నెలలో మాత్రమేలి లిసాధ్యమవుతుందని కావున ప్రభుత్వం భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు మేలు చేయాలని సూచించారు. వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలని,సన్న వడ్లకు బోనస్ వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు పంజా బాలు, గజ్వేల్ పట్టణ మండల అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ పంజాల అశోక్ గౌడ్, ఉప్పల మధుసూదన్ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్, మైస విజయ్ నాయని సందీప్ బారు అరవింద్ గజ్వేల్ మండల ఉపాధ్యక్షులు బార్ అరవింద్,



పంజాల వెంకట్ గౌడ్,, దువ్వల రాజు నవీన్ కుమార్, తదితరులు రైతులు పాల్గొన్నారు.


# ముమ్మరంగా సాగుతున్న మల్లికార్జున స్వామి దేవాలయం నిర్మాణం పనులు

## బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న మల్లికార్జున స్వామి దేవాలయం

**- ప్రత్యేక విద్యుదీ పాలంకరణ - త్రిశూలం దమరుకం పనులు - ప్రతినిత్యం అన్న ప్రసాద వితరణ - దాసారం గుట్ట రోడ్డు నిర్మాణం - 50 గదుల ధర్మ శాలలకు రోడ్డు నిర్మాణం - 50 గదుల ధర్మ శాలల నిర్మాణం అదనపు వ్యయం - మహా మండపం విస్తరణ - దుకాణములు సముదాయానికి 50 లక్షలు**

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయము నందు 2024-25 శ్రీ స్వామి వారి జాతర బ్రహ్మోత్సవాలు సందర్భంగా ముమ్మరంగా ఏర్పాట్ల తో పాటు దేవాలయం నందు చేపట్టిన నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నట్లు ఆలయ కార్య నిర్వాహన అధికారి బాలాజీ బుధవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. శ్రీస్వామివారి కళ్యాణం స్టేజి ఏర్పాటు. జాతర సందర్భంగా చలువ పందిర్లు , బ్యారికేడింగ్ పని, శ్రీ స్వామివారి కళ్యాణం, మహా శివరాత్రి, అగ్నిగుండాలు సమదర్భంగా ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ పని జాతర సందర్భంగా ఇల్యుమినేషన్ పనులు కమీషనరు వారి తుది ఉత్తర్వులకు లోబడి ఇ-టెండర్ ద్వారా నిర్వహించబడుతున్నట్లు చెప్పారు. దేవాలయం నందు రూ|| 12 కోట్ల వ్యయముతో నిర్మాణం చేయుచున్న క్యూ కాంప్లెక్స్ పనులు దేవాదాయ శాఖ కార్యనిర్వహక ఇంజనీరు వారి పర్యవేక్షణలో జరుగుచున్నవని, సుమారు 60% పనులు పూర్తి అయినట్లు ప్రస్తుత జాతర సందర్భంగా క్యూలెన్లు క్యూ కాంప్లెక్స్ ద్వారా నడుపుటకు అన్ని ఏర్పాట్లు చే యు ం ం ట జరుగుతున్నాయన్నారు. ప్రతి నెల దేవాదాయ శాఖ ఇంజనీరింగ్ విభాగం నుం క్వాలిటీ కంట్రోల్టెస్ట్ చేస్తున్నారని అన్నారు. వారి ఆదేశముల మేరకు దేవాలయం నుండి యం.బి రికార్డు ప్రకారం బిల్లులు చెల్లిస్తున్నారని అన్నారు. 2020 సంవత్సరము నుండి దేవాలయం నందు మహా మండపము విస్తరణ పని రూ|| 3.00 కొట్లు అన్నదాన సత్రము ముందు నిర్మాణం చేసిన (10) దుకాణముల సముదాయం 50 లక్షలు, (16) గదుల ధర్మశాల నిర్మాణం 1.32 కోట్లు, శ్రీ ఎల్లమ్మ అమ్మవారి దేవాలయం వద్ద మహా మండపము నిర్మాణం 73 లక్షలు, దేవాలయ ద్వారములకు వెండి తొడుగు పని 26 లక్షలు, శ్రీ భద్రకాళి, వీరభద్ర స్వామి ఆలయముల నిర్మాణం పని 10 లక్షలు, విజయ గణపతి ఆలయము నిర్మాణం 3.35 లక్షలు, రాతిగీరల మండపము పునఃరుద్ధరణ పని 19 లక్షలు, టాయిలెట్ బ్లాక్ నిర్మాణం 42 లక్షలు, శ్రీ ఎల్లమ్మ దేవాలయం వద్ద దుకాణముల నిర్మాణం పని 9 లక్షలు, జనరేటర్షెడ్డు నిర్మాణం పని 7.5 లక్షలు, శ్రీ స్వామివారికి స్వర్ణకిరీటము ఏర్పాటు పని 90 లక్షలు యూబిల్డింగ్ రిపేర్లు , రంగులు పని 22 లక్షలు మరియు ఇతర నిర్మాణం పనులు కమీషనరు దేవాదాయ శాఖ వారి ఆమోదపు ఉత్తర్వులు





పొంది దేవాదాయ శాఖ కార్యనిర్వహక ఇంజనీరు వారి పర్యవేక్షణలో సుమారు రూ|| 20 కోట్ల వ్యయముతో పూర్తయినట్లు చెప్పారు. 50 గదుల ధర్మశాలల నిర్మాణం అధనపు వ్యయము రూ||4,15,00,000-00 సొమ్ము పంచాయతి రాజ్శాఖ ఇంజనీర్లు రికార్డు చేసిన యం.బి ప్రకారముగా బిల్లులు చెల్లిస్తున్నట్లు,ఇట్టి పని పూర్తిగా పంచాయతిరాజ్ శాఖ ఇంజనీర్ల పర్యవేక్షణలో జరుగుతుందన్నారు. 50 గదుల ధర్మశాలలకు రోడ్డు నిర్మాణం పని వ్యయము రూ|| 3,40,00,000-00 సొమ్ము పంచాయతి రాజ్శాఖ ఇంజనీర్లు రికార్డు చేసిన యం.బి ప్రకారముగా బిల్లులు చెల్లించుట జరుగు చున్నదనీ ఇట్టి పని పూర్తిగా పంచాయతిరాజ్ శాఖ ఇంజనీర్ల పర్యవేక్షణలో చేపట్టినట్లు తెలిపారు. దాసారం గుట్ట రోడ్డు నిర్మాణం పని పంచాయతిరాజ్ శాఖ వారి ఎస్టిమేట్స్ ప్రకారం, దేవాదాయ శాఖ కమీషనరు వారి ఆమోదపు ఉత్తర్వుల ప్రకారం రూ॥4,40,00,000-00 వ్యయముతో చేపట్టడం జరిగిందన్నారు.పంచాయతి రాజ్శాఖ ఇంజనీర్లు రికార్డు చేసిన యం.బి ప్రకారముగా బిల్లులు చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు .ఇట్టి పని పూర్తిగా పంచాయతిరాజ్ శాఖ ఇంజనీర్ల పర్యవేక్షణలో చేపట్టుట జరిగిందన్నారు. శ్రీ స్వామివారి అన్నప్రసాద వితరణ ప్రతినిత్యం 50 మంది నుండి 100 మందికి మరియు ప్రతి ఆదివారం 100 మంది నుండి 200 మందికి పెంపుదల చేయడం జరిగిందన్నారు. సూతిమాను గుండు వద్ద రూ||70,00,000-00 వ్యయముతో కమీషనరు వారి ఆమోదపు ఉత్తర్వుల ప్రకారం నిర్మాణం చేయుచున్న త్రిశూలం డమరుకం నిర్మాణం పని దేవాదాయ శాఖ కార్యనిర్వహక ఇంజనీరు వారి పర్యవేక్షణలో జరుగుచున్నాయని అన్నారు.పట్టి పని దాదాపుగా పూర్తి కావచ్చి నందున ఈ బ్రహ్మోత్సవాలలో ప్రారంబించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# నేపాల్ వేదికపై గీతం ఖ్యాతి

**: యువత మార్పిడిలో భాగంగా నేపాల్ను సందర్శించిన గీతం విద్యార్థి మహిత**

పటాన్ చెరు మేజర్ న్యూస్...గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం శిఖలో మరో కలికితురాయి చేరింది. గీతం విద్యార్థిని మహితా కొండూరు మన దేశం తరఫున సాంస్కృతిక రాయబారిగా నేపాల్ లో పర్యటించి, అక్కడి ఉన్నతాధికారుల నుంచి ప్రశంసా పత్రాన్ని పొందారు. ఈ విషయాన్ని గీతం ఎన్.సీ.సీ. కేర్ టేకర్ ఆఫీసర్ ఎస్.అజయ్ కుమార్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.నేపాల్ లో అక్టోబర్ 21 నుంచి 29 వరకు నిర్వహించిన ఎన్.సీ.సీ.

యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ (వైఈపీ)లో సీనియర్ అండర్ ఆఫీసర్ మహిత కొండూరి విజయవంతంగా పాల్గొన్నారని, మన దేశం నుంచి మొత్తం 16 మందిని క్యాడెట్ లను ఎంపిక చేయగా, అందులో మన తెలుగు రాష్ట్రాల నుంచి మహిత ఒక్కరే ప్రాతినిధ్యం వహించినట్టు ఆయన వివరించారు.మహిత నేపాల్ లో ఉన్న సమయంలో అనేక కార్యకలాపాలలో పాల్గొనడమే గాక, సాహసోపేతమైన 'జంగిల్ సఫారీ'లో కూడా పాల్గొన్నట్టు తెలిపారు. ఆమె అంకితభావం, శ్రేష్టమైన ప్రదర్శనలను గుర్తించిన నేపాల్ లోని ఎన్.సీ.సీ. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ సురేశ్ కుమార్ కర్కి ఆమె విశిష్ట సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రాన్ని స్వయంగా అందజేశారన్నారు.భారతదేశ సాంస్కృతిక రాయబారిగా మహిత సాధించిన విజయాలు, ఆమె నిర్వహించిన పాత్రను గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, క్రీడలు-ఎన్.సీ.సీ. డైరెక్టర్ డాక్టర్ విజయ్ కుమార్ ఉపాధ్యాయ తదితరులు ప్రశంసించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.నేపాల్ లో మహిత అనుభవం ఆమె వ్యక్తిగత అభివృద్ధిని మెరుగుపరచడమే కాకుండా, విభిన్న నేపథ్యాల నుంచి వచ్చిన క్యాడెట్ ల మధ్య గొప్ప స్నేహాన్ని, ఆలోచనల మార్పిడిని కూడా ప్రోత్సహించినట్టు తెలిపారు.

# బొల్లారం మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం

**- బాధితుడి కుటుంబానికి ఉద్యోగం,డబుల్ బెడ్ రూమ్ అందించాలని ఏకగ్రీవ తీర్మానాలు**

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీలో ప్రమాదవశాత్తు విధులు నిర్వహిస్తూ పారిశుద్ధ్య కార్మికుడు లంబాడి నరసింహ మృతి చెందిన సంఘటనలో కుటుంబాన్ని ఆదుకోవాలని ఉన్నతాధికారుల సూచన మేరకు మున్సిపల్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సమావేశ మందిరంలో చైర్పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో సభ్యులు ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించారు.బాధితుడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు, డబుల్ బెడ్ రూమ్ అందించేలా తీర్మానం చేశారు.తీర్మాన సంబంధించిన అంశాలు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తో పాటు, జిల్లా కలెక్టర్కు పంపనున్నట్లు చైర్పర్సన్ రోజా బాల్ రెడ్డి స్పష్టం చేశారు.బాధితుడి కుటుంబానికి అండగా నిలవాల్సిన సమయమని చైర్పర్సన్ అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి, కమీషనర్



మంగతాయారు, మేనేజర్లు మల్లికార్జున్, నిర్మలారెడ్డి, ఆర్వో నర్సింలు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20 నుండి

## కొండ పోచమ్మ దేవాలయం వార్షికోత్సవం



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ఈ నెల 20 నుండి 22 వరకు జిల్లా పరిధిలోని తీగుల్ నర్సాపూర్ గ్రామమునకు ఉత్తర దిశలో ఉన్న శ్రీ కొండ పోచమ్మ దేవస్థానం అమ్మవారి వార్షికోత్సవం నిర్వహించబడుతుందని ఆలయ కార్య నిర్వహణాదికారి రవి కుమార్ బుధవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20 న ఉదయం 9.00 గంటలకు గణపతి పూజ, పుణ్యాహ వాచనం,అఖండ దీపస్థాపన, ఋత్విగ్వ రణం,అగ్ని ప్రతిష్టాపన,మూలమంత్ర హవనం,అభిషేకం 21 న ఉదయం 9.11 గంటలకు ప్రాతఃకాల పూజ,హవనం, మూలమ%శీ%త్ర హెూమము, స్థాపిత దేవతా పూజ,సామూహిక కుంకుమార్చన,మంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ 22 న ఉదయం 11.00 గంటలకు శ్రీ శివ పార్వతుల కళ్యాణోత్సవం మధ్యాహ్నం 1.00 గంటలకు పూర్ణాహుతి సాయంత్రం 5.30 నిమిషములకు సేవ తీయబడుతుందన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు.వార్షికోత్సవ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఇతోధిక సహకార మొనర్చి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరనీ తెలిపారు.శ్రీ కొండ పోచమ్మ నామంతో జగత్ ప్రసిద్ధి పొందిన జగన్మాత శీతలా దేవి వేలాది మంది ఆరాధ్య దైవమై నిత్య పూజలందుకొనుచు భక్తుల కోరికలు తీర్చు కల్పతరువయి విలసిల్లుచున్నదని అన్నారు.

# వాహనాలు తనిఖీ : ఎక్సైజ్ ఎస్సై సరిత



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : అక్రమ మద్యం, గంజాయి రావాణా జరుగుతుందన్న సమాచారం మేరకు బుధవారం రోజున ఎక్సైజ్ ఎస్సై సరిత తన సిబ్బందితో కలిసి మండల పరిధిలోని అల్వాల శివారులో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్రమంగా మద్యం, గంజాయి నీ తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



పుల్కల్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గొంగ్లూరు గ్రామంలో బుధవారం నాడు అదే గ్రామానికి చెందిన అశోక్ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి స్వామి హాజరయ్యారు.అయ్యప్ప స్వామి మహా పడిపూజను మాలాధారణ వేసిన భక్తులు ఘనంగా నిర్వహించారు,స్వామి వారి కీర్తనలు,భజనలు అయ్యప్ప స్వామి నామస్మరణ తో భక్తులు పాడిన పాటలు అలరించాయి. మండల ప్రజలు గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మంచి కార్యక్రమంలో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి డైరెక్టర్ రాంచంద్రారెడ్డి, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బ్రహ్మానంద రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు నగేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సిపిఎం చేర్యాల మండలం మహాసభను జయప్రదం చేయండి

## మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో



చేర్యాల మేజర్ న్యూస్: చేర్యాల :-నవంబర్ 16న చేర్యాల ఈడెన్ గార్డెన్ లో జరిగే సిపిఎం మండల మహాసభను జయప్రదం చేయాలని చేర్యాల మండల పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషుల అందరికీ మండల కార్యదర్శి కొంగరి వెంకటమావో పిలుపునివ్వడం జరిగింది.మండలంలోని చుంచనకోట గ్రామంలో చేర్యాల మండలం మహాసభ ను జయప్రదం చేయాలని మంగళవారం రోజున కరపత్రం విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా కొంగరి వెంకటమావో మాట్లాడుతూ మండలంలో సిపిఎం పార్టీ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నదని నేడు రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, మహిళలు, యువకులు, వివిధ రకాల వృత్తిదారులు అనేక సమస్యల ను ఎదుర్కొంటున్నారని గత పది సంవత్సరాల కాలం నుండి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, రైతుల ధరణి భూమి సమస్యలు, కార్మికుల కనీస వేతనాలు, ఉపాధి కూలీల సమస్యలు మొత్తం పెండింగ్ లో ఉన్నాయని , కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వీటిపై స్పందించకుండా కాలయాపన చేశారని మరియు మన ప్రాంతం అస్తిత్వాన్ని కోల్పోయే విధంగా పాలకులు వ్యవహరించారని, రెవెన్యూ డివిజన్ కోసం ఏళ్ల తరబడి పోరాటాలు నిర్వహించాల్సి వస్తుందని, ఉన్న నియోజకవర్గాన్ని కోల్పోవడం జరిగిందని. తిరిగి నియోజకవర్గాన్ని సాధించుకోవడం కోసం, మరియు చేర్యాల ప్రాంతంలో కోర్టును ఏర్పాటు చేయడం కోసం ,పెద్ద చెరువు మత్తడి స్థలాన్ని కాపాడుకోవడం కోసం ఇలాంటి అనేక పోరాటాలు గడిచిన కాలంలో సిపిఎం నిర్వహించిందని, రాబోయే రోజుల్లో చేర్యాల మండలంలో ప్రజలను ఏకం చేసి పోరాడి సాధించుకునే సమస్యలు అనేకం ఉన్నాయని ఈ సమస్యల ను గుర్తించి రాబోయే రోజుల్లో పోరాడి సాధించుకునేందుకు ఈ మహాసభలు దోహదపడతాయని ఈ మహాసభలను అత్యంత జయప్రదంగా నిర్వహించు కునేందుకు మండల ప్రజలు సహాయ, సహకారాలను అందించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా మండల కమిటీ సభ్యుడు, గొర్రె శ్రీనివాస్, శాఖ కార్యదర్శి పండుగ యాదగిరి, బింగి బాలమల్లు, ఆది రామయ్య, వడ్లకొండ సత్తయ్య, కృష్ణయ్య, బూడిద వెంకటయ్య, చంటి ప్రభాకర్, గుడ్ల శ్రీనివాస్, పోలోజు వెంకట నరసయ్య, బింగి సూరయ్య ,శీర్ల బాలయ్య, నక్కాని గూడెం లక్ష్మయ్య,ఎండి భాష తదితరులు పాల్గొన్నారు.

# 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు సకలం సిద్ధం

## గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ కేడం లింగమూర్తి



సిద్దిపేట:మేజర్ న్యూస్: విద్యార్థినీ,విద్యార్థులు యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడడం లింగమూర్తి.వారోత్సవాల వివరాలు బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సుధీర్ తో కలిసి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు లింగమూర్తి.గురువారం నుండి వారం రోజుల పాటు గ్రంథాలయ వారోత్సవాలు సిద్దిపేట జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహిస్తున్నామని వారోత్సవాల ప్రారంభానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ మను చౌదరి హాజరై కార్యక్రమాలను ప్రారంభిస్తారని చెప్పారు.ఈ వారోత్సవాల్లో 15న పుస్తక ప్రదర్శన,16న సుడోకు,క్విజ్ పోటీలు,17న కవి సమ్మేళనము,18న వ్యాసరచన పోటీలు,19న మహిళా దినోత్సవం,ముగ్గుల పోటీలు నిర్వహించి 20వ తేదీన ముగింపు సమావేశాలు ఉంటాయని బహుమతుల ప్రధానోత్సవాలు ఉంటాయని తెలిపారు.ఈ వారోత్సవాల్లో ప్రతి ఒక్కరు అధికారులు,విద్యావంతులు,వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అలాగే వివిధ ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థినీ,విద్యార్థులను గ్రంథాలయంలో నిర్వహించే కార్యక్రమాల్లో,పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని విద్యాసంస్థలకు సూచించారు.ప్రతి రోజు జిల్లా అధికారులు,కళాకారులు,కవులు ప్రముఖ వ్యక్తులను ఆహ్వానించి వారిచే ఉపన్యాసాలు ఇప్పించే విధంగా ఏర్పాటు చేశామన్నారు. కావున ప్రతి ఒక్కరూ కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.మరిన్ని వివరాలకు 9000599835,9701573406 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

# బాసర ఐఐఐటిలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థినికి న్యాయం చేయాలి

## : ఎబివిపి సిద్దిపేట జిల్లా శాఖ



సిద్దిపేట:మేజర్ న్యూస్: విద్యార్థినుల ఆత్మహత్యలు ప్రభుత్వాలకు పట్టడం లేదని మండిపడ్డారు సిద్దిపేట ఏబీవీపీ నాయకులు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో బుధవారం సిద్దిపేట పట్టణంలోని స్థానిక స్వామి వివేకానంద చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నిర్మల్,బాసర %×××%లో పీయూసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న స్వాతి ప్రియ హాస్టల్ గదిలో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని పరామర్శకు వెళితే విద్యార్థినికి న్యాయం చేయకుండా, న్యాయం కోసం వెళ్లిన ఏబీవీపీ నాయకులను అక్కడున్న యూనివర్సిటీ అధికారులు ప్రైవేట్ సిబ్బందిని,సెక్యూరిటీలను పెట్టి కనీసం విద్యార్థులని కూడా చూడకుండా ఇష్టం వచ్చినట్లు విచక్షణా రహితంగా దాడి చేయడం ఎంతో బాధకరమని ఆందోళన వ్యక్తం చేశారు.ఇలానే గతంలో కూడా ఒక విద్యార్థిని చనిపోతే ఇలానే ఏబీవీపీ విద్యార్థి నాయకులపై దాడి చేయించారని ఇలా బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ప్రాణాలు వారానికి ఒకటి పోయినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.బాసర ట్రిపుల్ ఐటీలో జరుగుతున్న ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యతవహించి విద్యార్థిని కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలని ఎబివిపి డిమాండ్ చేస్తుందన్నారు.అదే విధంగా ఎబివిపి విద్యార్థి నాయకులపై దాడి చేసిన సెక్యూరిటీ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేదంటే బాసర ట్రిపుల్ఐటీ విద్యార్థులకు న్యాయం జరిగేంతవరకు ఎబివిపి పోరాటం చేస్తూనే ఉంటుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో నగర కార్యదర్శి పరుశరామ్,రాకేష్, సంతోష్,వినయ్,అభి,ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలకు విరాళాలు అందజేత

గుమ్మడిదల మేజర్ న్యూస్:గుమ్మడిదల మండలం సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆలయాల నిర్మాణాలకు విరాళాలు బహూకరించారు. మండలంలోని బొంతపల్లి గ్రామం లో ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు బుధవారం అందజేశారు.అనంతరం నల్లవల్లి గ్రామం సమీపంలోని పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి పదివేల రూపాయల విరాళాన్ని కమిటీ సభ్యులకు చెక్కు రూపంలో బహుకరించారు. ఆలయాల అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా



సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శంకర్ యాదవ్, చక్రపాణి, వాసుదేవరెడ్డి, సూర్యనారాయణ, యాదగిరి, ఎల్లయ్య, బిక్షపతి, విష్ణువర్ధన్ ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా

# కలిసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ జీ అంజయ్య



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జీ అంజయ్య, సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి గారికి బుధవారం నాడు సంగారెడ్డి కలెక్టరెట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా పుష్ప గుచ్ఛ కలవడం జరిగింది.జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి గ్రంథాలయ అభివృదికి కృషి చేయాలని గ్రంథాలయ చైర్మన్ అంజయ్యతో తెలిపారు.అనంతరం గ్రంథాలయ చైర్మన్ అంజయ్య కలెక్టర్ తో మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలకు హాజరుకావాలని కోరారు జిల్లాలో గ్రంథాలయల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# ఆలయం చుట్టూ కాంక్రీట్ రోడ్డు పనులు పూర్తి



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల కేంద్ర సమీపంలోని తాంబేలు గుట్టపై నూతనంగా నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగ శివాలయం నిర్మాణ పనులు జోరుగా కొనసాగుతున్నాయి.దాతల నుంచి సేకరించిన విరాళాలతో ఆలయం చుట్టూ కాంక్రీట్ సిమెంట్ రోడ్డు పనులు బుధవారం పూర్తయ్యాయి. ఆలయ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో త్వరితగతిన పనులు జరుగుతున్నాయి.ఆలయ నిర్మాణంలో భాగస్తులైన దాతలకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# ఎమ్ ఈ ఓ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ నిరసన



సిద్దిపేట:మేజర్ న్యూస్: పెరిగిన ధరలకు అనుకూలంగా మిడ్డే మిల్స్ ఛార్జీలు పెంచాలని సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ఎంఈఓ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు ఎస్ ఎఫ్ ఐ సిద్దిపేట పట్టణ నాయకులు. సందర్భంగా ఎస్ఎఫ్ఐ సిద్దిపేట పట్టణ కార్యదర్శి బత్తుల అభిషేక్ భాను మాట్లాడుతూ రాష్ట్రంలో మధ్యాహ్న భోజనానికి మెస్ ఛార్జీలు పెంచినట్లుగా వార్తలు వచ్చాయని పెరిగిన ధరలకు అనుగుణంగా పాఠశాలలకు మిడ్డే మిల్స్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.గత ఎనిమిది సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు బకాయిలు విడుదల చేయడం లేదని మండిపడ్డారు.ఇకనైనా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు బకాయిలు తక్షణమే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షాన సిద్దిపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు,ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇదే మొండి వైఖరి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల చూపెడితే త్రులని,ఎమ్మెల్యేలని కూడా రోడ్లపై తిరగనియ్యమని హెచ్చరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తీర్చకుండానే చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.పరిస్థితులు ఇలానే ఉంటే తమ నిరసనలు తీవ్ర రూపం దాలుస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సిద్దిపేట పట్టణ నాయకులు అజయ్,అరుణ్ కుమార్,నవదీప్, హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

### సత్యనారాయణ వ్రత మహొత్సవాలు: వ్రత మహొత్సవంలో శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వాములవారు. ఎమ్మెల్యే వాకిటి సునీతలక్ష్మారెడ్డి

కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కుల్చారం మండలం లో సంగాయిపేట గ్రామంలో అతి పురాతన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన సామూహిక సత్యనారాయణ వ్రతాలతో పాటుగా యజ్ఞ హెూమాలు జరిగాయి, ఈ సందర్భంగా తోగూట పీఠాది పతి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామివార్ల ఆధ్వర్యంలో ప్రతీ యేట జరుపబడే శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలతోపాటు యజ్ఞ హెూమాలు జరుపబడతాయి ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కొల్చారం. తాజా మాజీ జెడ్పీటీసీ సంతోష్ మేఘమాల ,పాశం శ్రీనివాస్ రెడ్డి,నర్సాపూర్ మున్సిపల్ పట్టణ వైస్ ఛైర్మెన్ నయీం ఉద్దీన్, సత్యం గౌడ్,ప్రసాద్ , ఎల్లమయ్య,నరహరి,ప్రవీణ్ కుమార్ నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు హాజరైనారు

## ప్రజల సహకారంతో ప్రశాంత వాతావరణంలో

# సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే

● కుటుంబ సర్వేను మున్సిపల్ కమిషనర్ తాసిల్దార్ తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు ● జిల్లాలో ఇప్పటివరకు 33 % సర్వే ప్రక్రియ పూర్తి ● నిరభ్యంతరంగా కుటుంబ సర్వే వివరాలు అందించి ఎన్యుమరేటర్లకు సహకరించాలన్నారు ● డిఫాల్ట్ మిల్లర్స్ 25 శాతం పెనాల్టీ కట్టాలని ఆదేశించినట్లు తెలిపారు ● కొనుగోలు సమస్యలు నివృత్తి చేసుకోవచ్చని రైతులకు సూచించారు : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



రామాయంపేట మేజర్ న్యూస్ : జిల్లాలో ప్రజల సహకారంతో ప్రశాంత వాతావరణంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.బుధవారం రామాయంపేట మున్సిపాలిటీలో కుటుంబ సర్వేను మున్సిపల్ కమిషనర్ తాసిల్దార్ తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క నిరుపేద కి అందించాలనే లక్ష్యంతోనే సమగ్ర సర్వే కి శ్రీకారం చుట్టిందన్నారు జిల్లా వ్యాప్తంగా 02 లక్షల 20 వేల కుటుంబాలకు గాను 1600 మంది ఎన్యూమరేటర్స్,170 మంది సూపర్వైజర్, నియమించుకొని సర్వే ప్రక్రియనుజిల్లాల సమర్థవంతంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 33 % సర్వే ప్రక్రియ పూర్తి చేశామని, పూర్తిస్థాయిలో పది రోజులలో చివరి దశకు చేరుకుంటుందని చెప్పారుప్రజలందరూ ఎటువంటి సందేహాలకు గురికాకుండా, నిరభ్యంతరంగా కుటుంబ సర్వే వివరాలు అందించి ఎన్యుమరేటర్లకు సహకరించాలన్నారు. సర్వే ఫారంలో ప్రధాన ప్రశ్నలలో ఎలాంటి సమస్య ఎదురైన వెను వెంటనే ఎన్యూమరేటర్స్, సూపర్ వైజర్లు మరింత సమాచారం తెలుకోవడం కోసం ప్రణాళిక శాఖ నుండి అందించినటువంటి ఎన్యూమరేటర్స్ మార్గదర్శకాల పుస్తకంలో చూసుకోని ఎప్పటికప్పుడు సవరించుకోవాలని తెలిపారు.క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను పరిశీలించడానికి మున్సిపల్ కమిషనర్ తాసిల్దార్ మండల అభివృద్ధి అధికారులు పనిచేస్తున్నారని చెప్పారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగం పుంజుకుందని 40 సెంటర్లకు గాను ట్యాగింగ్ చేయడం జరిగిందని డిఫాల్ట్ మిల్లర్స్ 25 శాతం పెనాల్టీ కట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. మిల్లర్స్ కూడా ముందుకు వచ్చినట్లు చెప్పారు. త్వరలో ఇంకా 40 మిల్స్ అందుబాటులోకి వస్తాయని, కొనుగోలు వేగం పుంజుకుంటుందని చెప్పారు. అదేవిధంగా జిల్లాలో ధాన్యం భద్రపరచడానికి కొన్ని గోడౌన్స్ కూడా అందుబాటులోకి ఉంచామన్నారు. వాతావరణ అసమతుల్యతను దృష్టిలో పెట్టుకుని కొనుగోలు సెంటర్లో అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా



టార్పలిన్స్ అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. జిల్లాలో ఈసారి ధాన్యం ఎక్కువ మొత్తంలో ఉన్నట్లు ఇతర జిల్లాలకు తరలించేందుకు కమిషనర్ సివిల్ సప్లై వారికి అలాట్మెంట్ ఇవ్వాలని ప్రతిపాదనలు పంపినట్లు కలెక్టర్ వివరించారు. ధాన్యం కొనుగోలు సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సమస్యల నివృత్తికి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ 9281103685 నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు సమస్యలు నివృత్తి చేసుకోవచ్చని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ కమిషనర్, దేవేందర్, తాసిల్దార్ రజని సంబంధిత ఎన్నిమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి : పోలీస్ కమిషనర్ అనురాధ

## యువ కానిస్టేబుల్ ను కోల్పోవడం బాధాకరం



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పెంబర్తి నవీన్, కానిస్టేబుల్, వయస్సు 38 సంవత్సరాలు,2012 బ్యాచ్, కోహెడ పోలీస్ స్టేషన్ లో రైటర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 12 నాడు రాత్రి విధులు ముగించుకొని తిరిగి సిద్దిపేటకు వస్తుండగా మార్గమధ్య చిన్నకోడూర్ పోలీస్ స్టేషన్ పరిధి ఇబ్రహీం నగర్ గ్రామ శివారులో తాను నడుపుతున్న కారు అదుపుతప్పి డివైడర్ మధ్యలో నుండి పక్కకు వెళ్లి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సుకు డీకొట్టగా తీవ్ర గాయాలై ప్రమాద స్థలంలోనే మరణించడం జరిగిందనీ సిపి అనురాధ బుధవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు.చిన్నకోడూర్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారన్నారు. మృతునికి భార్య, కొడుకు, కూతురు, సంతానం కలరు. పోలీస్ కమిషనర్ అనురాధ కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి రోడ్డు ప్రమాదంలో అకస్మాత్తుగా చనిపోయినందుకు సంతాపం వ్యక్తం చేశారు. డిపార్ట్మెంట్ తరపున రావలసిన అన్ని బెనిఫిట్స్ త్వరలోనే కుటుంబ సభ్యులకు అందజేస్తామని తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి మృతదేహంపై పుష్పగుచ్చాలు వేసి నివాళు లర్పించారు.అనంతరం వారి బంధువులను పరామర్శిం చారు.డిపార్ట్మెంట్ తరపున అండగా ఉంటామని తెలిపారు. సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, టూ



టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, కోహెడ ఎస్ఐ అభిలాష్ ,చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ, అక్కన్నపేట ఎస్ఐ విజయ్ భాస్కర్, పోలీస్ అధికారులు సిబ్బంది బ్యాచ్ మెంట్ మిత్రులు మృతుని స్వగ్రామానికి వెళ్లి మృతదేహంపై పుష్పగుచ్చాలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు, అంత్యక్రియల నిమిత్తం ప్రభుత్వం తరపున 20 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అంత్యక్రియలలో పోలీస్ అధికారులు సిబ్బంది బ్యాచ్ మెంట్ పోలీసులు, చిన్ననాటి మిత్రులు గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కరాటే విద్యార్థులకు సన్మానం

## మహిళల ఆత్మరక్షణకు కరాటే విద్య ఎంతో దోహదం

**: దుబ్బాక సీఐ శ్రీనివాస్**

దుబ్బాక (అర్ సి) దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాలను అధిగమించడానికి ప్రతి ఒక్కరూ కరాటే శిక్షణ తీసుకోవాలని దుబ్బాక సీఐ శ్రీనివాస్ అన్నారు. ఇటీవల జాతీయస్థాయి మూడవ కరాటే కుంగ్ ఫూ ఛాంపియన్షిప్ పోటీల్లో దుబ్బాక మండలంలోని గాయత్రి వివేకానంద పాఠశాల విద్యార్థులు పాల్గొని రెండు బంగారు పథకాలు సాధించిన విషయం తెలిసిందే. ఈమేరకు బుధవారం దుబ్బాక సర్కిల్ కార్యాలయంలో తలారి నిశాల్ కోన మనశ్విన్ లకు స్వీట్లు తినిపించి సీఐ శ్రీనివాస్ శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మహిళ ఆత్మరక్షణకు కరాటే ఎంతో దోహదపడుతుందని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి మహిళ కరాటే శిక్షణపై అవగాహన ఉండాలన్నారు. అనంతరం విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారికీ శిక్షణ అందించిన యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు స్టైల్ చీఫ్ మాస్టర్ బురాని శ్రీకాంత్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో గాయత్రి వివేకానంద పాఠశాల ప్రిన్సిపల్ రేపాక భాస్కర్ రెడ్డి ఉన్నారు.



# విజిలెన్స్ అధికారుల తనిఖీ



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : మండలంలోని ఉత్తులూరు వద్ద ఉన్న సప్తగిరి రైస్మిల్లును బుధవారం సాయంత్రం రాష్ట్ర విజిలెన్స్ అధికారుల బృందం తనిఖీలు చేశారు. వీరోజిపల్లి తండాకు చెందిన ఓ వ్యక్తి మిల్లు నిర్వహకులు ధాన్యం సకాలంలో తీసుకోవడం లేదని, అదనంగా బస్తాకు నాలుగు కిలోలు జోకుతున్నారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిల్లులో విచారణ చేపట్టారు. వీరోజిపల్లితో పాటు పరిసర గ్రామాల రైతులను విచారించి మిల్లుకు 17న్యం తీసుకుంటున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని తేమ లేకుండా తీసుకురావాలని మిల్లు వ్యాపారులు సూచిస్తున్నారని కొంత ధాన్యం తేను ఉన్నా తీ కుంటున్నారని రైతులు అధికారులకు తెలిపారు. ఫిర్యాదు ఇచ్చిన వ్యక్తికి అసలు భూమే లేదని నకిలీ ఫిర్యాదు చేశాడని గుర్తించిన అధికారులు అతని పై మిల్లు నిర్వహకులు, రైతుల ఫిర్యాదు స్వీకరించి కేసు నమోదు చేయాలని స్థానిక ఎస్సై శంకర్కి విజిలెన్స్ అధికారులు సూచించారు. ఈ తనిఖీలో అడిషనల్ ఎస్పీలు ద్రోణా కార్యులు, శ్రీధర్రెడ్డి, తహసీల్దార్, ప్రభాకర్, ఎస్సైలు వెంకటేశ్వర్లు, సాంబశివరావు, ఏఎస్ఓ సుదర్శన్రెడ్డిలు పాల్గొన్నారు.

# ఫూట్ పాత్ పై పెట్టిన వస్తువులను

## తొలగించిన మున్సిపల్ సిబ్బంది



తూప్రాన్, మేజర్ న్యూస్ : తూప్రాన్ పట్టణంలో దుకాణాల ముందు యజమానులు పెట్టిన వస్తువులను మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది బుధవారం ఉదయం తొలగించారు. ఇక మీదట ఎవరైనా దుకాణాల ముందు గల ఫూట్ పాత్ పై ఎలాంటి వస్తువులు పెట్టిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి షాప్ తిరిగి యజమానులకు తగిన విధంగా సూచనలు సలహాలు ఇచ్చారు. ఇక మీదట ఎవరు కూడా ఫూట్ పాత్ లపై ఎలాంటి వస్తువులు కానీ, చిన్న చిన్న దుకాణాలు పెట్టవద్దని కమిషనర్ ఆదేశాలు జారీ చేయడం తోపాటు చర్యలు తీసుకుంటారని తెలిపారు. అలాగే వ్యాపారులు ఫూట్ పాత్ పై వస్తువులు పెట్టితే వాటిని సీజ్ చేసి ట్రాక్టర్ లో మున్సిపల్ ఆఫీస్ కు తరలించడం తో పాటు జరిమాన విధిస్తారని తెలిపారు. అలాగే వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మధు, వెంకటేష్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ లోని బాలాజీ నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అంజి గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడిపూజను బుధవారం నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వాములకు అల్పాహారాన్ని ప్రసాదంగా స్వీకరించారు.ఈ కార్యక్రమంలో గురు స్వాములు నాగరాజు, రామకృష్ణ, మహేష్, తిరుపతి, వెంకటరెడ్డి, స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతో ప్రశాంత వాతావరణంలో సర్వే

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..జిల్లాలో ప్రజల సహకారంతో ప్రశాంత వాతావరణంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.బుధవారం రామాయంపేట మున్సిపాలిటీలో కుటుంబ సర్వేను మున్సిపల్ కమిషనర్ తాసిల్దార్ తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క నిరుపేద కి అందించాలనే లక్ష్యంతోనే సమగ్ర సర్వే కి శ్రీకారం చుట్టిందన్నారు జిల్లా వ్యాప్తంగా 02 లక్షల 20 వేల కుటుంబాలకు గాను 1600 మంది ఎన్యూమరేటర్స్,170 మంది సూపర్వైజర్, నియమించుకొని సర్వే ప్రక్రియను జిల్లాల సమర్థవంతంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 33 % సర్వే ప్రక్రియ పూర్తి చేశామని, పూర్తిస్థాయిలో పది రోజులలో చివరి దశకు చేరుకుంటుందని చెప్పారు.ప్రజలందరూ ఎటువంటి సందేహాలకు గురికాకుండా, నిరభ్యంతరంగా కుటుంబ సర్వే వివరాలు అందించి ఎన్యుమరేటర్లకు సహకరించాలన్నారు.సర్వే ఫారంలో ప్రధాన ప్రశ్నలలో ఎలాంటి సమస్య ఎదురైన వెను వెంటనే ఎన్యూమరేటర్స్, సూపర్ వైజర్లు మరింత సమాచారం తెలుకోవడం కోసం ప్రణాళిక శాఖ నుండి అందించినటువంటి ఎన్యూమరేటర్స్ మార్గదర్శకాల పుస్తకంలో చూసుకొని ఎప్పటికప్పుడు సవరించుకోవాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను పరిశీలించడానికి మున్సిపల్ కమిషనర్ తాసిల్దార్ మండల అభివృద్ధి అధికారులు పనిచేస్తున్నారని చెప్పారు.జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగం పుంజుకుందని 40 సెంటర్లకు గాను ట్యాగింగ్ చేయడం జరిగిందని డిఫాల్ట్ మిల్లర్స్ 25 శాతం పెనాల్టీ కట్టాలని ఆదేశించినట్లు తెలిపారు.మిల్లర్స్ కూడా ముందుకు వచ్చినట్లు చెప్పారు. త్వరలో ఇంకా 40 మిల్స్ అందుబాటులోకి వస్తాయని, కొనుగోలు వేగం పుంజుకుంటుందని చెప్పారు. అదేవిధంగా జిల్లాలో ధాన్యం భద్రపరచడానికి కొన్ని గోడౌన్స్ కూడా అందుబాటులోకి ఉంచామన్నారు. వాతావరణ అసమతుల్యతను దృష్టిలో పెట్టుకుని కొనుగోలు సెంటర్లో అకాల వర్షాల కారణంగా ధాన్యం తడవకుండా టార్పలిన్స్ అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. జిల్లాలో ఈసారి ధాన్యం ఎక్కువ మొత్తంలో ఉన్నట్లు ఇతర జిల్లాలకు తరలించేందుకు కమిషనర్ సివిల్ సప్లై వారికి అలాట్మెంట్ ఇవ్వాలని ప్రతిపాదనలు పంపినట్లు కలెక్టర్ వివరించారు. ధాన్యం కొనుగోలు సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సమస్యల నివృత్తికి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ 9281103685 నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొనుగోలు సమస్యలు నివృత్తి చేసుకోవచ్చని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట మున్సిపల్ కమిషనర్, దేవేందర్, తాసిల్దార్ రజని సంబంధిత ఎన్నిమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇక ప్రజాసేవలో మమేకమవుతా

- ఆర్ కె ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్
- క్రియాశీల రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నట్లు ప్రకటన
- తండ్రి దండే రామకృష్ణ మార్గంలోనే ప్రజాసేవకు అంకితం
- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తా
- గ్రామాభివృద్ధి ఎజెండా ప్రకటన



జిన్నారం మేజర్ న్యూస్:ప్రజలకు సేవ చేసేందుకే క్రియాశీల రాజకీయాల్లోకి తాను ప్రవేశిస్తున్నట్లు ఆర్ కె ఫౌండేషన్ చైర్మన్ దండే రమాకాంత్ అన్నారు.ఈ మే-రకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకుని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తానని స్పష్టం చేశారు.తన తండ్రి జెడ్పి మాజీ చైర్మన్ దండే రామకృష్ణ బాటలో ప్రజా సేవకే అంకితం అవుతానన్నారు.కాజిపల్లి గ్రామా అభివృద్ధికి ఆర్ కె ఫౌండేషన్ దృష్టి సారించిన విషయాన్ని గుర్తు చేశారు.తాను చేయబోయే పనులపై ప్రత్యేక ఎజెండాను ప్రకటించారు. కాజిపల్లి గ్రామ ప్రజల జీవన విధానాన్ని మెరుగుపరిచేందుకు అవసరమైన అంశాలపై ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్తామన్నారు. విద్య, మౌలిక సదుపాయాలు, రహదారిల అభివృద్ధి ఆరోగ్య సంరక్షణ, భీమా కమ్యూనిటీ సేవలు, క్రీడలు వినోదం, తదితర అంశాలపై ప్రణాళికలు రచించినట్లు తెలిపారు. గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను పదవ తరగతికి అప్గ్రేట్ చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. సురక్షిత తాగునీరు, జర్నలిస్టు కాలనీకి, కాజిపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం అవసరమైతే బస్సు డిపో ఏర్పాటు, సీసీ రోడ్డు కనెక్టివిటీ రోడ్లు డ్రైనేజీ మాస్టర్ ప్లాన్, ప్రతి ఇంటికి సౌర విద్యుత్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ తో ఓవర్ హెడ్ ట్యాంక్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అభివృద్ధి డ్రైనేజీ నీటి కోసం ఎస్టిపి ఏర్పాటు దిశగా చర్యలకు పూనుకోనున్నట్లు తెలిపారు. మహిళ వైద్యురాలితో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ, ప్రభుత్వ ఆరోగ్య బీమా పథకాల ప్రతి గ్రామాన్ని నమోదు పశువుల భీమా, కమ్యూనిటీ సేవల్లో టిటిడి వెంకటేశ్వర స్వామి ఆలయం, కళ్యాణమండపం, చిల్డ్రన్ పార్కు, పెన్షన్ కోసం సహాయం లేడీస్ గ్రూప్స్, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్, ఎమ్మెస్ ఎంఈ ఎస్ఎంఈ బిజినెస్ యూనిట్లు, పశు వైద్యశాల ఏర్పాటు, ప్రతి ఇంటిలో నీటి సేకరణ, ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటేలా చర్యలు, కాలుష్య నియంత్రణ చర్యలు, వాయునాన్యత సూచికతో, వాయు కాలుష్య డిటెక్టర్, ఇక క్రీడలు, వినోదం అంశాల్లో సామాజిక పర్యావరణ అవసరాలకు ప్రాధాన్య మిస్తూ ప్రతి అంశాన్ని నెరవేర్చుకోవడం ద్వారా సామాజిక అభివృద్ధితో పాటు ఆర్థిక అభివృద్ధి జరుగుతుందన్నారు. తద్వారా కాజీపల్లి గ్రామం ఆదర్శవంతమైన గ్రామంగా ఇతర గ్రామాలకు రోల్ మోడల్ గా నిలుస్తుంది అన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణపై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం

## హాజరైన అడిషనల్ డిసిపి మల్లారెడ్డి

సిద్దిపేట:మేజర్ న్యూస్: మై భారత్,నెహ్రూ యువ కేంద్ర సిద్దిపేట,జిల్లా సమగ్ర శిక్షా సమన్వయంతో సిద్దిపేట పట్టణంలోని స్థానిక విపంచి కళా నిలయంలో మాదక ద్రవ్యాలపై జిల్లా స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా సమగ్ర శిక్ష,విద్యా శాఖ అకడమిక్ మానిటరింగ్ అధికారి భాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ డీసీపీ యస్.మల్లారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మాదక ద్రవ్యాల వల్ల యువత యొక్క జీవితాలు ఎలా నాశనం అవుతున్నాయో,ఏ విధంగా మాదక ద్రవ్యాల నుండి విముక్తి పొందాలో వివరించారు. ఒక వేళ యువత మాదక ద్రవ్యాలకు బానిసలయినట్లయితే పోలీస్ శాఖ,న్యాయ శాఖ నుండి ఎటువంటి పరిణామాలు ఉంటాయనే విషయాలపై కూడా అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడి బానిసలు కావద్దని,ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని,తల్లిదండ్రుల ఆశయాలు నీరు కార్చొద్దని, విద్యార్థులకు సూచించారు. సిద్దిపేట జిల్లా ఏరియా ఆసుపత్రి సూపరిడెంట్ శాంతి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు,మద్యపానం, ధూమపానం వల్ల మనుషులు ఎలాంటి వ్యాధుల బారిన పడతారో దానికి సంబంధించిన చికిత్స,కౌన్సిలింగ్ పై అవగాహన కల్పించారు.అంతకు పూర్వం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజు మాదక ద్రవ్యాలపై ప్రొజెక్టర్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ఎక్సైజ్ అడిషనల్ సూపరిడెంట్,సిద్దిపేట పట్టణ 2 టౌన్ సిఐ ఉపేందర్, సిద్దిపేట పట్టణ ఎక్సైజ్ %ూ×% కిరణ్,మై భారత్-నెహ్రూ యువ కేంద్ర జిల్లా కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్,నషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా కమ్యూనిటీ ఎడ్యూకెటర్ మురళి,జిల్లా యువజన సంఘాల ప్రతినిధి రాజు,జిల్లా వివిధ కళాశాలు, పాఠశాలల, ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విధ్యార్థినీ,విద్యార్థులు,తల్లి దండ్రులు పాల్గొన్నారు.



# బెక్కల్ కూటిగల్ గ్రామాల మధ్య బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలి



మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని బెక్కల్ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం నుండి కూటిగల్ గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. కూటిగల్ గ్రామంలో బుధవారం శ్రీరాముల కనకే అధ్యక్షతన జరిగిన సిపిఎం 5వ శాఖ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటిగల్ గ్రామ ప్రజలు రైతులు మండల కేంద్రానికి వెళ్లి పనులు చేసుకోవాలంటే రోడ్డు మార్గం సరిగా లేక వివిధ గ్రామాల నుండి తిరిగి వెళ్లి పనులు చేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు. గతంలో సాంక్షన్ అయిన ఈ బీటీ రోడ్డుకు మరమ్మత్తు పనులు చేపట్టాలన్నారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు దాసరి ప్రశాంత్, శ్రీరాముల వెంకటేశం, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి



చిన్నకోడూరు, మేజర్ న్యూస్ : చిన్నకోడూరు మండలం ఇబ్రహీం నగర్ రాజీవ్ రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి చెందినట్లు ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు. దుబ్బాక మండలం రామక్కపేటకు చెందిన పెంబర్తి నవీన్ (38)కోహెడ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ (రైటర్) గా పనిచేస్తూ సిద్దిపేట పట్టణంలో నివాసం ఉంటున్నాడు. విధులు ముగించుకుని మంగళవారం రాత్రి నవీన్ కారులో సిద్దిపేటకు వస్తున్న క్రమంలో ఇబ్రహీంనగర్ వద్దకు రాగానే కారు అదుపుతప్పి డివైడర్ ను దాటి సిద్దిపేట వైపు నుంచి కరీంనగర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఢీ కొట్టింది. దీంతో కానిస్టేబుల్ నవీన్ కు తీవ్ర గాయాలై అక్కడి కక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి

- న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రమేష్
- వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతి ప్రధానం



జిన్నారం మేజర్ న్యూస్:విద్యార్థులకు న్యాయవ్యవస్థ పై సంపూర్ణ అవగాహన ఉండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రమేష్ అన్నారు.బుధవారం జిన్నారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవ కార్యక్రమం సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన జ్ఞానేశ్వరి, అక్షయ విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలన్నారు.న్యాయవ్యవస్థలో ఎలా ఉండాలో అనే విషయాన్ని వివరించారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గృహహింస, బాల్య వివాహ నిషేధ చట్టం, పోస్కో చట్టం, వరకట్న నిషేధ చట్టాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు.బాగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఉచిత న్యాయ సలహాలు అవసరమైతే అందిస్తామన్నారు.కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏడాది వయసున్న బాబుకు అరుదైన ఇండియన్ రోబోటిక్ సర్జరీ

## ప్రీతి యూరాలజీ, కిడ్నీ ఆస్పత్రి ఘనత



హైదరాబాద్, మేజర్ న్యూస్: కేవలం ఏడాది వయసున్న బాబుకు అత్యాధునిక ఇండియన్ రోబోటిక్ టెక్నాలజీ ఉపయోగించి అరుదైన కిడ్నీ శస్త్రచికిత్సను నగరంలోని ప్రీతి యూరాలజీ కిడ్నీ ఆస్పత్రికి చెందిన చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, రోబోటిక్ సర్జన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వి. చంద్రమోహన్ చేశారు. అత్యంత చిన్న వయసున్న పిల్లల్లో కూడా సంక్లిష్టమైన కేసులకు చికిత్స చేసేందుకు రోబోటిక్ విధానం ఉపయోగపడుతుందన్న విషయం ఈ శస్త్రచికిత్సతో నిరూపితమైంది. ఎస్ ఎస్ ఐ మంత్ర రోబో పద్ధతిని, భారతీయ సంతతికి చెందిన అమెరికన్ వైద్యుడు, గుండె నిపుణుడు డా. సుధీర్ శ్రీవత్సవ కనిపెట్టారు.రాజేంద్రనగర్ ప్రాంతానికి చెందిన ఒక క్యాబ్డ్రైవర్ కుమారుడికి ఇప్పుడు ఏడాది వయసు. అతడికి పుట్టుకతోనే రెండు కిడ్నీలలో వాపు ఉంది. దీనికి చికిత్స చేయకపోతే.. మూత్రపిండాల పనితీరు తీవ్రంగా దెబ్బతింటుంది. సాధారణంగా ఇలాంటి సమస్యలకు ఓపెన్ శస్త్రచికిత్స చేసేవారు, తర్వాత లాపరోస్కాపిక్ పద్ధతిలో చేస్తున్నారు. అయితే ఈ కేసులో పూర్తి స్వదేశీ టెక్నాలజీతో రూపొందించిన ఎస్ఎస్ఐ మంత్ర అనే రోబోటిక్ సిస్టంతో శస్త్రచికిత్స చేయాలని డాక్టర్ చంద్రమోహన్ నిర్ణయించారు. రెండు కిడ్నీలకు శస్త్రచికిత్స చేయడానికి కేవలం నాలుగు చిన్న రంధ్రాలు మాత్రమే చేశారు. లాపరోస్కాపిక్ సర్జరీలలో అయితే సర్జన్లు తప్పనిసరిగా రోగికి బాగా దగ్గరగా ఉండి, కొన్ని గంటల పాటు చేత్తోనే సర్జికల్ పరికరాలను ఉపయోగించాల్సి ఉంటుంది. అయితే, రోబోటిక్ సర్జరీలో వైద్యులు ఒక కన్సోల్ వద్ద ఉండి, లోపలి దృశ్యాలను మరింత పెద్దగా చూస్తూ అత్యంత కచ్చితత్వంతో, యాంత్రిక చేతులతో, తక్కువ రంధ్రాలతో శస్త్రచికిత్స చేయగలరు. ఏడాది మాత్రమే వయసున్న ఈ బాబుకు కేవలం నాలుగు రంధ్రాలు చేసి, డాక్టర్ చంద్రమోహన్ రెండు కిడ్నీలకూ శస్త్రచికిత్స చేశారు. దీనివల్ల ఎనస్థీషియా ఎక్కువ ఇవ్వాల్సిన అవసరం తప్పింది, ఆస్పత్రిలో ఎక్కువ రోజులు ఉండక్కర్లేదు, రోగి కుటుంబానికి ముప్పు తగ్గడంతో పాటు ఖర్చు కూడా గణనీయంగా తగ్గింది. "కేవలం ఏడాది వయసున్న బాబుకు ఇండియన్ రోబోటిక్ శస్త్రచికిత్స చేయడం చాలా సంక్లిష్టం. ఎందుకంటే ఇందులో కచ్చితత్వం చాలా అవసరం. కానీ దీనివల్ల ప్రయోజనాలు చాలా ఉన్నాయి. రెండువైపులకూ కలిపి ఒకే సెట్ రంధ్రాలు చేయడం వల్ల బాబును ఆస్పత్రిలో ఉంచాల్సిన సమయం కూడా తగ్గింది. వేగంగా కోలుకున్నాడు. ఇది అంతర్జాతీయ స్థాయిలో కూడా చాలా అరుదైన టెక్నిక్" అని డాక్టర్ చంద్రమోహన్ వివరించారు. శస్త్రచికిత్స పూర్తయిన తర్వాత కేవలం 24 గంటల్లోనే బాబును డిశ్చార్జి చేశారు. అతడు తల్లి దగ్గర పాలు తాగి, ఎంచక్కా ఆడుకున్నాడు కూడా. అదే ఓపెన్ సర్జరీలలో అయితే ఇలా కోలుకోవడానికి కొన్ని వారాలు కూడా పడుతుంది. భారతదేశంలో రోబోటిక్ టెక్నాలజీ ఇప్పుడు బాగా అందుబాటులోకి వచ్చింది. ఇలాంటి ప్రొసీజర్ల వల్ల చిన్నపిల్లల యూరాలజీ రంగాన్ని సమూలంగా మార్చగలగడం సాధ్యమవుతుంది. చిన్న పిల్లలకు ఇది బాగా సురక్షితం, ఖర్చు కూడా తక్కువ.

# త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన దేవ్ ఐటీ

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆహ్మదాబాద్ ఆధారంగా స్థాపించబడిన దేవ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లిమిటెడ్ (దేవ్ ఐటీ) తన క్యూ2 ఎఫ్ వై 25 మరియు హెచ్1 ఎఫ్ వై 25 ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్, క్లౌడ్ సర్వీసులు, మేనేజ్డ్ ఐటీ సేవలతో పాటు అనేక సాంకేతిక పరిష్కారాలను అందిస్తూ, కంపెనీ విశేషమైన అభివృద్ధిని సాధించింది.ముఖ్య ఆర్థిక వివరాలు:మొత్తం ఆదాయం: ?48.24 కోట్లు (69.26% వృద్ధి)ఎబిటా ?11.23 కోట్లు (329.64% వృద్ధి) పిఏటి: ?8.07 కోట్లు (390.66% వృద్ధి)దేవ్ ఐటీ వ్యవస్థాపకుడు ఛైర్మన్ ప్రణవ్ పాండ్యా ఈ సందర్భంగా మాట్లాడుతూ, "క్యూ2లో సాధించిన ఈ అసాధారణ వృద్ధి మా సాంకేతిక పరిజ్ఞానం, నాణ్యత, నూతనతపై మాకున్న కట్టుబాటును ప్రతిబింబిస్తుంది. 'కౌశల్ దర్పన్,' 'రాజ్‌కిసాన్ సాథీ' వంటి ముఖ్య ప్రాజెక్టుల విజయవంతమైన పొందిక, ఎంఎస్ పి ఇండియా సదస్సులో గెలుచుకున్న పురస్కారం మాకున్న విశ్వాసాన్ని మరింత బలపరుస్తుందని తెలిపారు.ముఖ్య ఆర్డర్లు: కౌశల్ దర్పన్: 2 కోట్ల రూపాయల విలువైన ఒప్పందం.రాజ్‌కిసాన్ సాథీ: 5 కోట్ల రూపాయల ఒప్పందం.జిఎస్ఎఫ్ సి కాంట్రాక్ట్: 97 లక్షల రూపాయల ఐటీ సేవల కాంట్రాక్ట్.ప్రధానమంత్రి మోదీ ప్రారంభించిన స్విట్ ప్రాజెక్ట్: ఐఎఫ్ఎస్ సిఏకోసం రూపొందించిన ఈ సిస్టమ్ ఆపరేషన్స్‌ను సులభతరం చేస్తుంది.దేవ్ ఐటీ, 1997లో స్థాపించబడిన ఈ సంస్థ దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో తన స్థానాన్ని బలపరుస్తూ, డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్, క్లౌడ్, ఎంటర్‌ప్రైజ్ అప్లికేషన్స్ తదితర సేవలను అందిస్తోంది.

# చిన్నవయసులోనే మధుమేహం

- గత రెండు మూడేళ్లలో ఈ సంఖ్య దాదాపు రెట్టింపు
- ఎప్పటికప్పుడు స్క్రీనింగ్ తప్పక చేయించుకోవాలి
- కుటుంబం, సమాజం నుంచి మద్దతు అవసరం
- గంటసేపు కూర్చుంటే ఒక సిగరెట్ కాల్చినంత నష్టం
- కామినేని ఆస్పత్రి డయాబెటాలజిస్ట్ డాక్టర్ సందీప్ రెడ్డి
- ఆస్పత్రిలో డయాబెటిక్ ప్యాకేజి ఆవిష్కరణ




హైదరాబాద్, మేజర్ న్యూస్ : చిన్నవయసులోనే మధుమేహం వచ్చేవారి సంఖ్య గత రెండు మూడేళ్లలోనే దాదాపు రెట్టింపు అయ్యిందని, ప్రధానంగా జీవనశైలి సమస్యలు, ఒత్తిడి ఇందుకు కారణం అవుతున్నాయని కామినేని ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ డయాబెటాలజిస్ట్ డాక్టర్ జి. సందీప్ రెడ్డి తెలిపారు. నవంబర్ 14 గురువారం ప్రపంచ మధుమేహ దినం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో సుమారు 40-50 ఏళ్లు దాటిన తర్వాతవారిలోనే మధుమేహం కనిపించేది. కానీ ఇప్పుడు 20లు, 30లలో ఉన్నవారికీ ఈ సమస్య ఉంటోంది. నిత్యజీవితం తో పాటు ఉద్యోగాల్లో విపరీతమైన ఒత్తిడి ఉండడం, ఎక్కువసేపు కదలకుండా ఒకేచోట కూర్చుండిపోవడం, ఎలా పడితే అలా తినేయడం, ముఖ్యంగా ఇంట్లో వండుకోవడం మానేసి ఆర్డర్లు పెట్టుకుంటూ అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ఇందుకు కారణాలవుతున్నాయి. దీనికితోడు మద్యపానం, ధూమపానం కూడా యువతలో ఎక్కువగా కనిపిస్తున్నాయి. గంట సేపు ఒకేచోట కదలకుండా కూర్చుంటేనే.. ఒక సిగరెట్ కాల్చినంత నష్టం జరుగుతుంది. గుర్తించడం ఇలా..సాధారణంగా మధుమేహం లక్షణాలు ఏమీ లేవని వదిలేయకూడదు. మన ఇంట్లో ఎవరికైనా మధుమేహం ఉన్నా, మనకు ఊబకాయం ఉన్నా.. ఇప్పుడు 20ల నుంచే ఎప్పటికప్పుడు మధుమేహ పరీక్షలు చేయించుకోవాలి. ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, పోస్ట్ ప్రాండియల్, హెచ్‌బీఏ1సీ.. ఈ మూడు పరీక్షలూ చేయించుకోవాలి. ర్యాండమ్ బ్లడ్ షుగర్ చేయించడం అనవసరం. చాలామంది తమకు ఎలాంటి లక్షణాలు లేవని, అలాంటప్పుడు మధుమేహం ఉండే అవకాశం ఎందుకు ఉంటుందని అడుగుతారు. లక్షణాలు అంటే.. ఆకలి ఎక్కువ కావడం, మూత్రవిసర్జనకు ఎక్కువగా వెళ్లాల్సి రావడం లాంటివి. కానీ, అవి బయటపడేసరికి మధుమేహం చాలా ఎక్కువగా ఉండి.. దాదాపుగా ఇన్సులిన్ ఇవ్వాల్సిన అవసరం ఉంటుంది. అందుకే లక్షణాలున్నా, లేకపోయినా పరీక్షలు చేయించుకుని వాటి ఫలితాలను బట్టి తగిన వైద్యుడి వద్దకు వెళ్లడం ముఖ్యం.

దీర్ఘకాల సమస్యలు: మధుమేహం వల్ల శారీరకంగా, మానసికంగా, సమాజపరంగా కూడా చాలా రకాల సమస్యలు వస్తాయి. శారీరకంగా చూసుకుంటే.. కంటిచూపు,మూత్రపిండాలు, కాలేయం, గుండె.. ఇలా అన్ని అవయవాలూ దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. దీర్ఘకాలంలో మధుమేహం అదుపులో లేకపోతేనే ఈసమస్యలు వస్తాయి. మధుమేహం ఎక్కువైనా, తక్కువైనా కూడా మెదడు పనితీరు దెబ్బతింటుంది. దానివల్ల మానసిక సమస్యలు తలెత్తుతాయి. అలాగే ఎవరైనా సరే తమకు మధుమేహం ఉందని



తెలియగానే ఒక్కసారిగా డిప్రెషన్‌లోకి వెళ్లిపోతారు. సమాజంలో పదిమందితో కలవలేక ఇబ్బంది పడతారు. తరచు మూత్రవిసర్జనకు వెళ్లాల్సి రావడం లాంటి వాటిని పెద్ద సమస్యలుగా భావిస్తారు. వీటినుంచి బయటపడాలంటే ముందుగా కుటుంబసభ్యుల నుంచి మద్దతు అవసరం అవుతుంది. దాంతోపాటు సమాజంలో అందరితో కలిసిమెలిసి ఉండాలి. స్నేహితులతో కలిసి తిరగడం, ముఖ్యమైన కార్యక్రమాలకు హాజరవ్వడం ద్వారా మానసికంగా దృఢంగా తయారవుతారు.

ఆహారపు అలవాట్లు: ఇప్పుడు చాలామంది ఇంట్లో వంటలు మానేసి ఆన్‌లైన్‌లో ఆర్డర్లు పెట్టేసుకుంటున్నారు. అందులో కూడా ఆరోగ్యకరమైన ఆహారం కాకుండా.. పిజ్జాలు, బర్గర్లు ఎక్కువగా తింటున్నారు. దీనివల్ల సమస్యలు ఎక్కువవుతున్నాయి. మధుమేహం వచ్చినవారు ప్రోటీన్లు, కూరగాయలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలి. ఉదయం టిఫిన్‌లో కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి. ఇడ్లీ, దోశ లాంటివి తరచు తినకుండా.. ముందుగా కూరగాయ ముక్కలు తినాలి. ఆ తర్వాత కార్బోహైడ్రేట్లు తక్కువ స్థాయిలో తీసుకోవాలి. భోజనంలో కూడా అలాగే ముందుగా కూరలు తిన్న తర్వాత.. అప్పుడు అన్నం తినాలి. అందులోనూ మిల్లెట్లు, బ్రౌన్ రైస్, బ్లాక్ రైస్ లాంటివి తింటే మంచిది. డయాబెటిస్ రివర్స్ చేయడం..కొద్దిమందికి డయాబెటిస్ రివర్స్ కూడా చేయొచ్చు. దానివల్ల ఇక భవిష్యత్తులో వారికి మందులు వాడాల్సిన అవసరం ఉండదు. ప్రధానంగా తక్కువ వయసు ఉన్నవారు, ఊబకాయం ఉన్నవారు, సీ పెప్టైడ్ ఎక్కువ ఉన్నవారు, ఒకటి లేదా రెండు మందులు మాత్రమే వాడుతున్నవారు.. ఇలాంటి వారికి డయాబెటిస్ రివర్స్ చేసేందుకు అవకాశం ఉంటుంది. ఇన్సులిన్ వాడేవారికి రివర్స్ అయ్యే అవకాశం తక్కువ. రివర్స్ అయిన తర్వాత కూడా ఆహారపు అలవాట్లు, శారీరక వ్యాయామం తప్పనిసరిగా పాటించాలి. లేకపోతే మళ్లీ వచ్చేస్తుంది.

# రిసార్ట్ శైలి జీవనమే లక్ష్యంగా ఐఖ్యా ఇన్‌ఫ్రా డెవలపర్స్ 'ఈ5వరల్డ్' కు అంకురార్పణ

- ఐకేఎఫ్ ఫైనాన్స్ సహకారంతో
- ఈ ప్రాజెక్టు మూడు దశల్లో పూర్తి



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఐఖ్యా ఇన్‌ఫ్రా డెవలపర్స్ ఆధ్వర్యంలో ఐకేఎఫ్ ఫైనాన్స్ సహకారంతో హైదరాబాద్%ూ జుజు =ుయ ఖబఝితీ దీ ఎఅశ్రీశ్రీం దవవఋఎబ.ఎతీఎఏస్త్రఝఅశ్రీ.ఎశీఎ౧%లో ఇరవై ఎకరాల విస్తీర్ణంలో లగ్జరీతో కూడిన రిసార్ట్ శైలి జీవనమే లక్ష్యంగా 'ఈ5వరల్డ్' కు అంకురార్పణ జరిగింది. ఈ వివరాలు తెలిపేందుకు బంజారాహిల్స్ లోని తాజ్ డెక్కన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐకేఎఫ్ ఫైనాన్స్ వ్యవస్థాపకులు, ఈ5వరల్డ్ ప్రమోటర్ వీజీకే ప్రసాద్ మాట్లాడుతూ రిసార్ట్ స్టైల్ లివింగ్‌లో సరికొత్త కాన్సెప్ట్‌ను పరిచయం చేస్తున్నామని చెప్పారు. ఇది లగ్జరీ, వెల్నెస్, నేచర్ సమతుల్యతతో డిజైన్ చేయబడిందన్నారు. ఇరవై ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ రిసార్ట్ ప్రత్యేకంగా రూపొందించామని తెలిపారు. ప్రీమియం సౌకర్యాలు కలవన్నారు. ప్రకృతి నుంచి స్ఫూర్తి పొందే ఆర్కిటెక్చర్ ఇక్కడ ప్రత్యేకత అన్నారు. దీనిని మూడు దశల్లో అభివృద్ధి చేయనున్నామని చెప్పారు. మొదటి దశలో 1 నుంచి 5 ఎకరాలు, రెండో దశలో 2 నుంచి 10 ఎకరాలు, మూడో దశలో 3 నుంచి 5 ఎకరాలు అభివృద్ధి చేయనున్నామన్నారు. లగ్జరీ, వెల్నెస్, స్థిరమైన డిజైన్‌తో హైదరాబాదులో కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేస్తున్నామని చెప్పారు. ఇది పచ్చని వాతావరణంలో ప్రశాంతతతో కూడిన ఉన్నత స్థాయి రిసార్ట్ జీవనానికి నిలయంగా ఉండనుందన్నారు.ఐకేఎఫ్ ఫైనాన్స్ రూ. 2,356.99 కోట్లు మార్కెట్ క్యాపిటలైజేషన్ కలిగిన విశ్వసనీయ ఆర్థిక సంస్థ అన్నారు. హైదరాబాద్‌లో లగ్జరీ లివింగ్‌ను మలుపు తిప్పేందుకు సిద్ధమవుతున్నామని చెప్పారు. ఇది కేవలం ఒక లగ్జరీ రిసార్ట్ లివింగ్ కమ్యూనిటీ మాత్రమే కాదని, ఇది నాణ్యత, ఆవిష్కరణ, స్థిరమైన జీవనం తాలుకా నిబద్ధతను ప్రతిబింబిస్తుందని తెలిపారు. ఆర్కిటెక్చర్ కీర్తి షా లగ్జరీ, నేచర్ కలయిక విజన్ అద్భుతమన్నారు. ఉన్నతమైన జీవన విధానానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. ఇక్కడ నివసించే వారికి లగ్జరీ జీవనంతో పాటు పర్యావరణ అనుకూల వాతావరణాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ లగ్జరీ రిసార్ట్స్‌కు ఎక్కువ డిమాండ్ ఉందన్నారు. పెట్టుబడిదారులు దీర్ఘకాలంలో వృద్ధిపై ఆసక్తి చూపిస్తున్నారన్నారు. పెట్టుబడిదారులకు ఫ్రాక్షనల్ ఓనర్‌షిప్ అందించే ప్రత్యేక అవకాశాన్ని అందిస్తున్నామని చెప్పారు. ఈ మోడల్ ద్వారా పెట్టుబడిదారులు రిసార్ట్‌లో భాగస్వామ్యం పొందవచ్చన్నారు.ఈ సందర్భంగా ఓపస్ ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ రఘురాం వుప్పుటూరి మాట్లాడుతూ ఫ్రాక్షనల్ ఓనర్‌షిప్ ద్వారా దీనిని అందరికి చేరువ చేయనున్నామని చెప్పారు. రూ.10 లక్షలలోపు మొత్తంతో రిసార్ట్‌లో భాగస్వామ్యం పొందవచ్చన్నారు. ఇది కుటుంబాలు సమయం గడిపేందుకు ఒక వీకెండ్ గమ్యస్థలంగా కూడా ఉంటుందన్నారు. ఇందులో ఉన్న విస్తృతమైన సౌకర్యాలు అన్ని వయస్సులు, వర్గాలకు అనుకూలంగా రూపొందించబడ్డాయని చెప్పారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరికి అనుకూలంగా ఉన్నాయన్నారు.

# మొట్టమొదటి అంధ పాఠశాలను ఏర్పాటు చేసిన గొప్ప సంఘ సంస్కర్త వాలంటిన్ హాయ్

## ఎమ్మెల్యే కెపి. వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : సమాజంలో అంధుల పట్ల జరుగుతున్న వివక్షతకు చలించి వారి కోసం 1784లో ప్రపంచంలోనే మొట్టమొదటి అంధ పాఠశాలను ఏర్పాటు చేసిన గొప్ప సంఘ సంస్కర్త వాలెంటిన్ హాయ్ అని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. బుధవారం 130 సుభాష్ నగర్ డివిజన్ లూయిస్ బ్రెయిలీ భవనం నందు వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలెంటిన్ హాయ్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై వాలెంటిన్ హాయ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అందులో అక్షర జ్యోతిని వెలిగించిన గొప్ప సంఘసంస్కర్త వాలెంటిన్ హాయ్ అని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు నా దృష్టికి తీసుకువస్తూ సమస్యల పరిష్కారానికి వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్డ్ సంఘ సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయన్నారు. రానున్న రోజుల్లో కూడా వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్డ్ సంఘం సభ్యులకు నా మద్దతు ఎప్పుడు ఉంటుందన్నారు. అనంతరం పలువురు అంధులు, వికలాంగులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్డ్ సంఘ సభ్యులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం నేనున్నానంటూ ఎప్పుడూ ముందుండే నాయకులు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. దివ్యాంగుల బస్ పాస్ కోసం అసెంబ్లీలో మొట్టమొదటిసారి మాట్లాడిన నాయకులు ఎమ్మెల్యే అని అన్నారు. అదేవిధంగా సూరారం కాలనీకి బస్సు సర్వీసులను పునఃప్రారంభించాలని కోరగా వెంటనే స్పందించి బస్సు సర్వీసులను పునఃప్రారంభించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. మా వెంటే ఉంటూ మా సంక్షేమానికి కృషిచేసే ఎమ్మెల్యే సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు పెద్ద వెంకటస్వామి, గుబ్బల లక్ష్మీనారాయణ, ప్రభాకర్, ఇస్మాయిల్, జావిద్, మధు, వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్డ్ సంఘ అధ్యక్షులు అంజయ్య, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు యాదయ్య యాదవ్, సభ్యులు దేవి, శేఖర్, ఆంజనేయులు, సత్యం, వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంచి నీటి సమస్యను పరిష్కరించండి

## సిపిఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : పేదలకు ఒక విధంగా ధనికులకు ఒక విధంగా నీటి సరఫరా చేస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి సమస్యను పరిష్కరించాలని సిపిఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం సిపిఐ మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వాటర్ బోర్డు డిప్యూటీ జనరల్ మేనేజర్ చంద్ర మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మంచి నీళ్లకు సంబందించిన అనేక సమస్య వివరించి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి నీళ్ల సమస్యలపై అనేక సార్లు పిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అనేక అవకతవకలు జరుగుతున్నాయని పేద ప్రజలకు, వికర్ సెక్షన్ ఒక విధంగా విల్లాలు, గ్రేటర్ కమ్యూనిటీకి ఒక విధంగా వాటర్ సప్లై జరుగుతుందని తెలియజేశారు. పేద ప్రజలు ఎక్కువగా వున్నా ప్రాంతాలలో నీళ్ల వినియోగం ఎక్కువ ఉంటుందని, అదే ధనికులు వుండే ప్రాంతాలలో నీళ్ల వినియోగం తక్కువగా ఉంటుందని అన్నారు. కానీ ఇక్కడ వాటర్ బోర్డు వారు ధనవంతులకు ఎక్కువ పేద ప్రజలకు తక్కువ నీళ్ల సప్లై చేస్తున్నారని ఎద్దేవా చేశారు. నిజాంపేట్ 33 వ డివిజన్ మదర్ తెరిసా విగ్రహం నుండి దాదాపు విజయ్ టింబర్ విల్ల వరకు ప్రతి సారి ఐదు గంటలు నీళ్ల సప్లై వస్తుంది.. అంటే దేనికి సాంకేతం అని ప్రశ్నిచ్చారు. అదే విధంగా గోదావరి నుండి వచ్చే నీళ్లకు సంబందించిన పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. పేద ప్రజలు నివసించే ఇంద్రన్న కాలనీ, ఎన్టీఆర్ నగర్, సాయి నగర్, రాజీవ్ గాంధీ నగర్, ఇందిరమ్మ ఇల్లులు, రాజీవ్ గృహకల్ప, నిజాంపేట్ విలేజ్, జకర్నలిస్ట్ కాలనీ లాంటి ప్రాంతాలలో తప్పని సరిగా మంచి నీళ్ల సప్లై చేయాలనీ లేని పక్షంలో పేద ప్రజలు నివసించే ప్రాంతాల వారిని సమీకరించి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరుణాకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, రవీందర్ రావు, ఆశీ యాదయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై దాడి చేసిన నిందితుల అరెస్ట్

## 12 గంటల్లో పట్టుకున్న

## ఖైరతాబాద్,అబిడ్స్ పోలీసులు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :న్యాయవాది పై గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో దాడి చేసి కలకలం సృష్టించిన వ్యక్తులను 12 గంటల్లో ఖైరతాబాద్, అబిడ్స్ పోలీసులు అరెస్టు చేసి ఇద్దరు నిందితులను రిమాండ్ కు తరలించారు.బుదవారం అబిడ్స్ లోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసిపి లు సంజయ్, చంద్రశేఖర్ లు సంయుక్తంగా వివరాలను వెల్లడించారు. మంగళవారం ఖైరతాబాద్ నుంచి నెక్లెస్ రోడ్ వైపు న్యాయవాది కళ్యాణ్ కుక్కతో కలిసి వాకింగ్ చేస్తుండగా గుర్తు తెలియని ఇద్దరు దుండగులు అతనిని అటకాయించి తన మొబైల్ ఇవ్వాలని అడిగారు.కళ్యాణ్ ప్రతిఘటించడంతో నిందితులు తమ వెంట తెచ్చుకున్న కత్తితో అతని పై దాడి చేశారు. చేయి అడ్డుపెట్టడంతో చేతికి గాయాలు అయ్యాయి. ఈ దాడిలో సెల్ ఫోన్ కింద పడిపోగా దాన్ని తీసుకొని ద్విచక్ర వాహనంపై దుండగులు పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసును నమోదు చేసుకుని, రెండు బృందాలుగా ఏర్పడి సీసీ కెమెరాల ఆధారంగా వేట సాగించారు. ముషీరాబాద్ కు చెందిన మైనర్ అస్మాబాద్, బండ్ల గూడకు చెందిన ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.ఈ ఇద్దరు స్నేహితులు నిందితులు న్యాయవాది పై దాడి కంటే ముందు గన్ ఫౌండ్రిలోని ప్రసాద్ అపార్ట్మెంట్ లో పనిచేసే శ్రీకారన్ ధమాల్ వాచ్మెన్ పై దాడి చేశారు. అతని సెల్ ఫోన్ సైతం ఇదే పద్ధతిలో ఎత్తుకెళ్లిపోయారు. ఇద్దరు మైనర్లను పోలిసులు అరెస్ట్ చేసి చోరీ చేసిన రెండు సెల్ ఫోన్లు, చోరీకి వినియోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని ఇద్దరు మైనర్లను కోర్టుకు హాజరు పరిచారు.కాగా ముషీరాబాద్ కి చెందిన మైనర్ గతంలో సెల్ ఫోన్ దొంగతనం కేసులో జైలుకు కూడా వెళ్ళివచ్చాడనీ తెలిపారు. ఈ కేసును 12 గంటల్లో చేదించిన ఖైరతాబాద్ ,అబిడ్స్ క్రైమ్ బృందాలకు సెంట్రల్ జోన్ డీసీపీ రివార్డు ప్రకటించినట్లు చెప్పారు.ఈ సమావేశంలో అబిడ్స్ ఇన్ స్పెక్టర్ రాజగోపాల్ రెడ్డి, డి ఐ నరసింహ,ఖైరతాబాద్ డీఐ సైదులు, ఎస్ఐ లు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శిల్పాఆర్ట్స్ కాపర్తి ప్రకాశ్‌కు సత్కారం..



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : శిల్పా ఆర్ట్స్ వ్యవస్థాపకురాలు కాపర్తి ప్రకాశ్‌కు ఉత్తమ ఆర్గనైజర్‌గా గుర్తించి తెలుగు సాహిత్యకళాపీఠం వ్యవస్థాపక వార్షికోత్సవంలో ఘనంగా సత్కరించి అవార్డును ప్రదానం చేసారు. ఈ అవార్డు తనకు రావడం స్ఫూర్తినిస్తుందని, మరిన్ని కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రోత్సాహంగా ఉందని హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు చిక్కారామదాసు, చిక్కా కిరణ్, దేవదాసు పాల్గొన్నారు. డా.వోలేటి పార్వతీశం, కవి ఈటెల సమ్మన్న, దాసి సాంబయ్య, జర్నలిస్టు వెంకటనారాయణ, పి.అశోక్ తదితరులు అతిథులుగా హాజరయ్యారు.

# 14న షుగర్ వ్యాధి గ్రస్తులకు నాసా ఆసుపత్రిలో తక్కువ ధరలకే వైద్య పరీక్షలు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనవంబర్ 14 వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా చింతల్‌కుంట లోని నాసా హాస్పిటల్ లో షుగర్ వ్యాధి గ్రస్తుల కోసం అతి తక్కువ ధరలకే పరీక్షలు నిర్వహిస్తున్నామని నాసా హాస్పిటల్ యాజమాన్యం తెలిపింది. దీనిని ఎల్బీనగర్ లోని పరిసర ప్రాంతాల్లో ఉండే ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆసుపత్రి వర్గాలు తెలిపారు. ప్రస్తుతం దయాబెటిస్ రోజురోజుకు పెరిగిపోతుందని గతంలో కేవలం సీనియర్ సిటిజన్స్ మాత్రమే డాయాబెటిస్ బారిన పడే వారని కానీ నేడు మారిన ఆహారపు పద్దతుల వల్ల యువతకు కూడా దయాబెటిస్ వస్తుందని వారు తెలిపారు. దీనిని ప్రారంభ దశలోనే గుర్తించినట్లుయితే ఎలాంటి నష్టం ఉండదని ఒకవేళ గుర్తించని పరిస్థితుల్లో పరిస్థితి చేయి దాటి పోయే అవకాశాలు ఉంటాయని వైద్యులు తెలిపారు. అందుకోసం ప్రతి ఒక్కరు ఎప్పకపుడు షుగర్ పరీక్ష చేయించుకోవాలని తెలిపారు. కొన్ని ఆకులు, ఇతర పద్దతుల ద్వారా షుగర్ వ్యాధిని తగ్గించుకునే ప్రయత్నం చేయడం కరెక్ట్ కాదని అది కొంత వరకు మాత్రమే లబ్ది చేకూరుస్తుందని తెలిపారు. వైద్యుల సూచన మేరకు పరీక్షల అనంతరం షుగర్ మనలో ఎంతో ఉందో తెలుసుకున్న తర్వాత దానికే తగ్గట్లుగా టాబ్లెట్లు వాడడం ద్వారా ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ కార్తీక్, నవీన్‌కుమార్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేలో ఎలాంటి తప్పులు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.. సర్వేలో ఎలాంటి తప్పులు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు.సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేపై సంబంధిత నోడల్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా సమగ్ర కుటుంబ సర్వే ఫారములు నింపే విధానాన్ని క్షుణ్ణంగా నోడల్ అధికారులకు కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే పై నోడల్ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే ఫారములను నింపే విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి తప్పులు నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. సర్వే లక్ష్యాలు నెరవేర్చే బాధ్యత ఎన్యుమరేటర్ల దేనని, చెప్పారు. సమగ్ర కుటుంబ సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ముందుకు వెళ్ళాల్సిన బాధ్యత ఉందన్నారు.ఎన్యూమరేటర్లు సర్వేలో క్వాలిటీ తో పాటు క్వాంటీటి ని కూడా ఫోకస్ చేసుకుంటూ ఇంకా జరుగబోయే రోజులో కూడా ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూసుకోవాలన్నారు.సర్వేకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని బ్లాక్ లలో ఎన్యూమరేటర్లు ద్వారా సర్వే ప్రక్రియ కొనసాగించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించాలని కొనుగోలు సమస్యలపై రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు సవ్యంగా జరిగేలా చర్యలు చేపట్టాలని నోడల్ అధికారులను ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సిపిఓ బద్రీనాథ్, డిపిఓ యాదయ్య, సంబంధిత ఇతర నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు నుండి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం

## మెదక్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమాదేవి



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...రైతు నుండి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని మెదక్ రెవెన్యూ డివిజనల్ అధికారి రమాదేవి తెలిపారు.

మంగళవారం మెదక్ మండలంలో మాచవరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీవో రమాదేవి పరిశీలించారు ఈ సందర్భంగా ఆర్డిఓ ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సదుపాయాలు,. ధాన్యం విక్రయ కేంద్రాల్లో రైతుల సమస్యలు తెలుసుకొని, వాటికి తగిన పరిష్కారాలు చూపేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతులు దాన్యం విక్రయాల్లో నాణ్యత పాటించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు సకాలంలో చెల్లింపులు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం తేమశాతాన్ని పరిశీలించారు.రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు విక్రయాలు చేయొద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మణ్ బాబు సంబందిత రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వినియోగదారుల అవగాహన సదస్సు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వినియోగదారుల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు కూన వేణు, విజయ్ కుమార్ మాక్యం కన్స్యూమర్ ఫోరం మెంబర్, అమృత శ్రీ జిల్లా ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్, అనిల్ కుమార్ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతైనా అవసరమని అన్నారు. విద్యార్థులు నిత్య జీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండటానికి, ఒకవేళ సమస్యలు వస్తే వాటిని అధిగమించడానికి చట్టాలు తోడ్పడతాయని సూచించారు. సమాచార హక్కు చట్టం, పలువాహనాలు చట్టం, బాల కార్మిక నిర్మూలన చట్టం, బాల్యవివాహాల నిరోధక చట్టం, న్యాయ సేవ సహాయం పై పలు చట్టాల పైన విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు అందరూ చట్టాలను గౌరవిస్తూ అవసరమైతే తోటి వారికి తెలియజేస్తూ సమాజానికి ఆదర్శవంతంగా ఉపయోగకరంగా ఉండాలని సూచించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో భవిత కళాశాల కరస్పాండెంట్ బాలరాజు, కళాశాల డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, రాజు కళాశాల లెక్చరర్లు, శ్రీ సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరంగం రవి, శ్రీ సాధన కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలతో నేరాలు తగ్గుముఖం : ఏసిపి పురుషోత్తం రెడ్డి



కొండపాక మేజర్ న్యూస్.... గ్రామాల్లో సీసీ కెమెరాలు అమర్చడంతో చాలావరకు నేరాలు తగ్గుముఖం పడతాయని గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి అన్నారు బుధవారం మండల కేంద్రంలోని కొండపాకలో గ్రామస్తుల సహకారంతో రెండు లక్షల రూపాయల విలువ గల సీసీ కెమెరాలను ఏసీ పి పురుషోత్తం రెడ్డి అమర్చి గ్రామస్తులకు సీసీ కెమెరాలపై అవగాహన కల్పించారు గ్రామాల్లో సీసీ కెమెరా అమర్చడంతో దొంగతనాలు చాలావరకు తగ్గుతాయని వాటి వల్ల పోలీసుల భారం కూడా తగ్గుతుందని ఆయన అన్నారు నేరాలు చేసే వాళ్లకు కెమెరాలు ఉండడంతో దొంగతనం చేసేవారు గ్రామంలో రావడానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని వారు తెలిపారు సీసీ కెమెరాలకు గ్రామానికి చెందిన బాలకృష్ణారెడ్డి మంచాల శ్రీనివాస్ గౌడ్ శ్యామ్మోహన్ ఒక్కొక్కరు యాభై వేల రూపాయల కనక రాములు 15 వేలు చొప్పున గ్రామానికి ఇవ్వడంతో కెమెరాలు అమర్చడం జరిగిందని తెలిపారు సహకరించిన వారిని ఏసీ పి పురుషోత్తం రెడ్డి అభినందించారు ఈ కార్యక్రమంలో తోగుట సీఐ లతీఫ్ కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాసులు సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# వివాహ వేడుకల్లో పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే



మద్దూర్/మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని తాజ్ మహల్ గార్డెన్లో జరిగే వల్లంపట్ల గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ గూళ్ల సత్య కళ ఆనందం కూతురు వివాహ వేడుకల్లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి బుధవారం పాల్గొన్నారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, తాజా మాజీ సర్పంచులు ఎంపీటీసీలు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు వాటర్ ఫిల్టర్ విరాళం అందజేత



మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు వాటర్ ఫిల్టర్ నాలుగు వాటర్ బాటిల్స్ పాఠశాల పూర్వ విద్యార్థి పాత రాములు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్ని రకాలుగా సహాయం అందించడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి ఎంఈఓ మీనాంజనేయులు, గ్రామ తాజా మాజీ సర్పంచ్ బండి శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఎంపిటిసి నందన బోయిన నరసింహులు, విద్యా కమిటీ చైర్మన్ ఎర్ర సుజాత, మాజీ విద్యా కమిటీ చైర్మన్ దాసరి వేణుగోపాల్, మేడిచెల్మి భాస్కర్, మహిపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, గ్రామస్తులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## తంగళ్ళపల్లి గ్రామంలో

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



కోహెడ మేజర్ న్యూస్:తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ సహకారంతో మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఈ రోజు తంగళ్లపల్లి గ్రామంలోని గ్రామ చావడి వద్ద గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయినీ సంపత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్దిదారులు గడ్డం స్వాతి 10,500/- రూపాయలు పొదిల లక్ష్మి 11,000/-రూపాయలు,పులి ఉప్పలయ్య 21,000/-రూపాయలు,కొత్తూరి రాజయ్య 10,000/-రూపాయల విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండిపెల్లి నారాయణ గౌడ్,మాజీ ఎంపీటీసీ కత్తి నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాము శ్రీకాంత్, చిగిరి కొమురయ్య, ఇటిక్యాల రాజమౌళి,పిల్లి సత్యనారాయణ, పులి రాజు,బుర్ర రవి, మహ్మద్ అబ్దుల్ రఫీ, గాడిచర్ల సంపత్ కుమార్,గడ్డం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన

## డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మనూర్ మండల పరిధిలోని రాణాపూర్ గ్రామనికి చెందిన యం.కిష్టయ్య కి ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట అర్జున్ శ్రీకాంత్ అమృత్ తదితరులు పాల్గొన్నారు